జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963061761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 16-08-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 101 పేజీలు: 8 వెల : రూ.7


# ఊరువాడా.. స్వాతంత్ర్య సంబరం

**శ్రీకాకుళం, ఆగస్టు 15 (వార్త):** 78వ స్వాతంత్ర్య సంబరాలను జిల్లావ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీకాకుళం పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. తొలుత పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను మంత్రితో పాటు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సత్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ అధికారులు, సంస్థలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే శ్రీకాకుళం నగరంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. వాంబే కాలనీలోని ఐసీడీఎస్ కార్యాలయం నుంచి మిల్లు జంక్షన్ వరకు జరిగిన ర్యాలీలో మంత్రి అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండుశంకర్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.









## అవార్డు గ్రహీతకు అభినందన మందార మాల



జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో
పౌర సంబంధాల సంబంధాల అధికారి (పీఆర్వో) గా
విధులు నిర్వహిస్తున్న **శ్రీ ఎస్.వి. సత్యప్రసాద్ గారికి**
గౌ॥ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు
**శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారి** చేతుల మీదుగా
అవార్డు అందుకున్నారు.
78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా
శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన పంద్రాగస్టు కార్యక్రమంలో
ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.
అంకిత భావంతో విధి నిర్వహణ, అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను
ఈ అవార్డుకు ఎంపిక చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ **శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,**
జిల్లా ఎస్పీ **శ్రీ కె.వి. మహేశ్వర్ రెడ్డి,**
జాయింట్ కలెక్టర్ **శ్రీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్,**
శ్రీకాకుళం శాసనసభ్యులు **గౌ॥ శ్రీ గొండు శంకర్** తదితరులు పాల్గొన్నారు.
అవార్డు గ్రహీత సత్య ప్రసాద్ ను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి
**కె. చెన్నకేశవరావు,** డిపిఆర్ఓ **బాలమాన్ సింగ్,**
డిఐపిఆర్ శాఖలోని పలువురు ఉద్యోగులు అభినందించారు.

**శ్రీ ఎస్.వి. సత్యప్రసాద్ గారు**
పి.ఆర్.ఓ., పౌర సంబంధాల శాఖ
శ్రీకాకుళం

అభినందనలతో... జాతీయ వార్త తెలుగు దిన పత్రిక రిపోర్టర్స్
మరియు
సిహెచ్.జెస్సిక, పి.చరణ్‌తేజ, పి. పవన్ సాయి,
ఎస్. చేతన్, ఎస్. జెస్సిక

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## భారీ జాతీయ జెండాతో ఊరేగింపు

నరసన్నపేట, ఆగస్టు15(వార్త) : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నరసన్నపేటలో వంద అడుగుల జాతీయ జెండాతో స్థానికులు పట్టణ పుర వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. యువతలో దేశ సమైక్యత భావాలు పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని పలువురు వక్తలు అన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి పల్లిపేట జంక్షన్ మీదుగా త్రివర్ణ పతాకంతో అవగాహన కల్పించారు.



టెక్కలి, ఆగస్టు15(వార్త) : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని టెక్కలి కోర్టుల సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు జాతీయ పతాకాన్ని గౌరవించాలని, రాజ్యాంగ విలువలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు డీవీ వివేకానంద, ఇతర న్యాయవాదులు, కోర్టు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ, ఆగస్టు15(వార్త): పాలకొండ మండలంలో వాడవాడలా మువ్వన్నల జెండా రెపరెపలాడింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు కృషిచేసిన మహనీయులను ఎన్నడూ మరిచిపోరాదన్నారు. ఆర్‌డీవో కార్యాలయంలో ఆర్‌డీవో వీవీ రమణ జెండాను ఆవిష్కరించారు. ఎస్‌డీపీవో కార్యాలయంలో కేవీ కృష్ణారావు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ మురళీకృష్ణ, సీఏఎం చంద్రమౌళి, ఎస్ఐ ప్రశాంత్ కుమార్, ఆయా కార్యాలయాల సిబ్బంది, టీడీపీ నాయకులు గంట సంతోష్, సుంకరి అనిల్‌దత్, అంపోలు శ్రీను, గండి రామినాయుడు పాల్గొన్నారు.

### నగర పంచాయతీలో..

స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ సర్వేశ్వరరావు, పాలవలస ధవలేశ్వ రరావు,వెలమల మన్మథరావు, కడగల రమణ, తుమ్మ గుంట శంకర్, దుప్పాడ పాపినాయుడు, కిల్లారి మోహన్ పాల్గొన్నారు.






# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



### దేశ భవిష్యత్తు అందరి బాధ్యత

ఆమదాలవలస, ఆగస్టు15(వార్త):దేశ భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో పురపాలక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ కె.వెంకటేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిపారు. విద్యార్థులు జాతీయ, దేశభక్తి గీతాలను ఆలపించారు.

పోలాకి, ఆగస్టు15(వార్త): మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బ్రిటిష్ పాలకులపై ఎందరో మహానుభావులు జరిపిన సుదీర్ఘ పోరాటాల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్య దినోత్సవమన్నారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







### అమర వీరుల త్యాగాల మరువలేనివి ..

నరసన్నపేట, ఆగస్టు15(వార్త): దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. నరసన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జామియా మసీదు వద్ద ..

నరసన్నపేట జామియా మసీదులో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముస్లింలంతా కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. దేశ సార్వభౌమత్వాన్ని పరిరక్షించేందుకు, లౌకిక, ప్రజాస్వామ్య విధానాలకు కట్టుబడి ఉండాలని పలువురు ముస్లిం పెద్దలు సూచించారు.

### జనసేన కార్యాలయంలో..

నరసన్నపేట జనసేన కార్యాలయంలో పార్టీ ఇన్‌చార్జి బలగ ప్రవీణ్‌కుమార్ జెండా ఆవిష్కరించారు. ఎంతోమంది మహనీయుల త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఉపయోగించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి యోగహరి, లావేటి బుజ్జమ్మ, లింగాలపాడు, తామరాపల్లి, సత్యవరం, పోలాకి, రామయ్యవలస, రావులవలస, బొరిగి వలస గ్రామాల నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.



### అమరవీరుల త్యాగం స్వాతంత్ర్యం

జలుమూరు, ఆగస్టు15(వార్త): ఎంతోమంది అమర వీరుల త్యాగఫలమే ఈ స్వాతంత్ర్యం అని శ్రీముఖ లింగం సర్పంచ్ తమ్మనగారి సతీష్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీముఖలింగం గ్రామ సచివాలయం, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్ ఆవరణలో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వాతంత్ర్య అమరవీరుల గొప్పతనాన్ని వివరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తర్ర బలరాం, టీడీపీ నాయకులు దేవ మాస్టారు, స్కూల్ కమిటీ చైర్మన్ చింతాడ కేశవరావు కొప్పల కొండయ్య పాల్గొన్నారు.

### ప్రభుత్వ కార్యాలయాల్లో ..

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణపతాకం రెపరెపలాడింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మెండ విజయశాంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, కార్యాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వాన గోపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని అన్ని సచివాలయాలు, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.






జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన తిరుమలరావు

మందస, ఆగస్టు 15 (వార్త): మందస మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వాయలపల్లి తిరుమలరావు బాధ్యతలు స్వీకరించారు. ఆగస్టు 15న బాధ్యతలు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గతంలో పని చేసిన అనుభవం ఉండడంతో మండలాన్ని అభివృద్ధి పథాన నడిపిస్తానన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులను సమన్వయం చేసుకుని, సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఎంపీపీ డొక్కరి దానయ్య, జడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, ఈవో పీఆర్డీ అరసాడ రఘుపతిరావు, సిబ్బంది, మందస పీహెచ్‌సీ వైద్యాధికారి మద్దిల సంపత్‌రావు తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.



# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం






మందస, ఆగస్టు 15(వార్త): మందస మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి ఒక్కరిలో జాతీయభావం కనిపించింది. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, జడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ మద్దిల కృష్ణమూర్తి, పోలీసు స్టేషన్లో ఎస్ఐ అనిల్‌కుమార్ జెండా వందనం గావించారు. ఉద్దానం, పల్లపు, మైదాన, గిరిజన ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిపారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో త్రివర్ణపతాకం రెపరెపలాడింది. గ్రామ సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది.



**ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ..**

స్వాతంత్ర్య దినోత్సవం రోజున చిన్నారుల ప్రదర్శించిన జాతీయ నాయకుల వేషధారణ ఎంతగానో ఆకట్టుకుంది. భేతాళపురం ఎంపీపీ స్కూల్‌లో స్వామి వివేకానంద, భరతమాత, మదర్‌థెరిసా, కర్షకుడు, సైనికుడు వేషధారణలతో చిన్నారులు చూపరులను ఆకట్టుకున్నారు.

**పుర వీధుల్లో హర ఘర్ తిరంగా ..**

మందస పుర వీధుల్లో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీవోఏలు నాగమణి, శోభ, నీరజ, శారద, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**విక్టరీ స్కూల్‌లో ..**

పాతపట్నం, ఆగస్టు15(వార్త): పాతపట్నం విక్టరీ పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు అత్యంత ఉత్సాహ భరితంగా జరిగాయి. ప్రిన్సిపాల్ శంకరనారాయణ జెండాను ఆవిష్కరించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవని, చిన్నతనం నుంచే వాటిని అనుసరించాలని హితవు పలికారు. విద్యార్థినీ, విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ముఖ్యంగా చిన్నారులు వేసిన జాతీయ నాయకుల వేషధారణ ఆకట్టుకుంది. హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ విన్యాసాలు ఆహూతులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాయి. కరస్పాండెంట్ తారకేశ్వరరావు, సెక్రటరీ అప్పారావు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.



**రవీంద్రభారతిలో ..**

పాతపట్నం రవీంద్రభారతి పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథి మన్మథరావు మాట్లాడుతూ మహనీయుల త్యాగఫలితమే నేటి స్వాతంత్ర్యం అన్నారు. నార్త్ ఆంధ్ర జోనల్ ఇన్‌చార్జి ఎన్.వెంకటేష్ మాట్లాడుతూ ఈ స్వాతంత్ర్యం వ్యక్తులు ఇతరులపై ఆధారపడకుండా కొత్త అవకాశాలను అన్వేషించడానికి వీలు కల్పిస్తుందన్నారు. కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.



**వాడవాడలా ముప్వన్నెల జెండా రెపరెపలు**

సంతబొమ్మాళి, ఆగస్టు 15(వార్త ): స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సంతబొమ్మాళి తహసీల్దార్ కార్యాలయంలో జడ్పీటీసీసభ్యుడు పాల వసంతరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. సంతబొమ్మాళి, నౌపడ పోలీస్‌స్టేషన్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, వసతిగృహాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. అన్ని పాఠశాలల్లో సర్పంచులు,విద్యాకమిటీ చైర్మన్లు జాతీయ జెండా ఎగురవేస్తూ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ స్వాతంత్ర్యం ఎందరో మహానుభావుల త్యాగఫలం అన్నారు. స్వాతంత్ర్య పోరాటయోధుల చరిత్ర భావితరాలకు తెలియజెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





**విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ..**

బూర్జ, ఆగస్టు15(వార్త): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొల్లివలస డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జెండా వందనం గావించారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు బహూకరించారు. కార్యక్రమంలో కొల్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. సింగన్నపాలెం ఎంపీపీ స్కూల్, అంగన్‌వాడీ విద్యార్థులకు ప్లాంకులు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, స్టేషనరీ అందచేశారు. కార్యక్రమంలో రుంకు అనంతరావు, కిల్లాన నరేష్, తులగాపు గౌతమ్, కిల్లాన అనంత్, కొమరాపు ప్రసాద్, పీరుకట్ల గణేష్, టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

**గంగమ్మపేట గ్రామ స్కూల్ ప్రాంగణంలో..**

బూర్జ మండలం గంగమ్మపేట గ్రామ స్కూల్ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యాకమిటీ చైర్మన్ ఎరిపిల్లి సింహాచలం పతాక ఆవిష్కరణ చేశారు. టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పిల్లా కన్నంనాయుడు, స్థానిక పెద్దలు మేడి ప్రసాదరావు, మామిడి అప్పలనాయుడు విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.





**కోకా వారి జూనియర్ కళాశాలలో ..**

గార, ఆగస్టు 15(వార్త): కె.మత్స్యలేశం పంచాయతీ, వాడపాలెం గ్రామంలోని కోకా వారి జూని యర్ కళాశాలలో గురువారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పలరాము(డీఐఈఓ)జాతీయ పతాకాన్ని ఎగర వేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఇందిర, కామర్స్ లెక్చరర్ సత్యనారాయణ, స్థానిక జనసేన నాయకులు గుంటు శ్రీనివాసరావు కళాశాల అభివృద్ధికి తమ వంతుగా విరాళాన్ని రూ.10,000 అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుడ్డ లలిత ఎర్రన్న, మోస సత్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయుడు జేసీదేవదాస్, కాలేజీ సిబ్బంది, ప్రజాస్వామ్య పరిరక్షణ జిల్లా సభ్యులు, మండల సభ్యులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

**లిటిల్ స్టార్స్ స్కూల్లో ..**

కళింగపట్నంలోని లిటిల్‌స్టార్ కాన్వెంట్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాలు జరిపారు. ఫౌండర్ తాళ్లూరి శివనరసింహప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సీతారామలక్ష్మి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కలెక్టరేట్‌లో..

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ ఎగురవేశారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఊరు వాడా..
# జెండా పండుగ

**శ్రీకాకుళం, ఆగస్టు 15 (వార్త): :** 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా జెండా పండగను గురువారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో జాతీయ జెండాను వ్యవసాయ, మార్కెటింగ్, పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె వి మహేశ్వర రెడ్డి పాల్గొని పోలీసులు, హెూం గార్డులు, ఎన్.సి.సి.కేడెట్లు నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఆయన చదివి వినిపించారు. అనంతరం ఆర్.సి.ఎం లేయోలా 30 మంది విద్యార్థులతో బాలలము మేము ప్రదర్శన, పిఎన్ కోలనిలో గల సాయినాథ్ విద్యామందిర్ 55మంది విద్యార్థులతో జయహెూ జయహెూ భారత్ ప్రదర్శన, టంగుటూరి ప్రకాశం పంతులు మునిసిపల్ హైస్కూల్ 40 మంది విద్యార్థులతో సిక్కోలు వైభవం నృత్య రూపకం, పి.ఎన్ కాలనీ న్యూ సెంట్రల్ స్కూల్ 50 మంది విద్యార్థులచే వందేమాతరం ప్రదర్శన, కేజీబీవీ గార 75 మంది విద్యార్థులతో ఎలుగెత్తి పాడరా వందేమాతరం, ఐటీడీఏ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ 10 మంది విద్యార్థులచే ట్రైబల్ ఫోక్ డాన్స్ ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పలు శాఖలు తమ ప్రగతికి కనబరుస్తూ శకటాలను ప్రదర్శించారు. వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ , మత్స్య శాఖ, సమగ్ర శిక్ష, ఉద్యానవన శాఖ, గిరిజన సహకార సంస్థ, అగ్నిమాపక శాఖ, డిఆర్డిఏ, ఎపిఎంఐపి, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, చేనేత మరియు జౌళీ శాఖ, అటవీ, తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రితో పాటు అధికారులు సందర్శించారు. కార్యక్రమంలో శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ మహమ్మద్, జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు, ఆర్డీఓ పీహెచ్ రంగయ్యతో పాటు జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

## బీజేపీ కార్యాలయంలో...



శ్రీకాకుళం నగరంలోని బీజేపీ కార్యాలయంలో జాతీయ జెండాను పార్టీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగిఉమామహేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జీ, శవ్వాన ఉమామహేశ్వరి, చల్లా వెంకటేశ్వరావు, బీన వంశీ, పూడి బాలాదిత్య, పి.సూర్యకుమారి, పొన్నాడ సంజీవ రావు, కోరాడ అప్పలరాజు, పూజారి చల్లయ్య, చిట్టి తౌడు, బి.రాజేశ్వరి, వి.ఉమామహేశ్వరరావు, డి.వి.ఎస్.ఎన్ సోమేషన్, సరళ, భైరి అప్పారావు, వావిలిపల్లి చంద్రరావు, లోలుగు సింహాచలం, రామారావు, గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ ఉద్యోగులకు అవార్డులు



జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో డివిజనల్ పిఆర్ఓ గా పనిచేస్తున్న ఎన్.రాజు, పౌర సంబంధాల అధికారిగా పనిచేస్తున్న ఎస్వి సత్యప్రసాద్‌లు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన పంద్రాగస్టు కార్యక్రమంలో వీరికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అంకిత భావంతో విధి నిర్వహణ, అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను వీరిని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డు గ్రహీతలు రాజు, సత్య ప్రసాద్ లను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కే. చెన్నకేశవరావు, డిపిఆర్ఓ బాలమాన్ సింగ్, డిఐపిఆర్ శాఖలోని పలువురు ఉద్యోగులు అభినందించారు.



## అక్కివరం పంచాయతీలో..

**ఆమదాలవలస, ఆగస్టు15 (వార్త):** ఆమదాలవలస మండలం అక్కివరం గ్రామపంచాయతీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గురుగుబెల్లి జయ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి హిమబిందు, గ్రామ పెద్దలు గురుగుబెల్లి నవీన్, బెండి రాముతో పాటు పంచాయతీ, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పలాసలో..

**పలాస, ఆగస్టు15(వార్త):** పలాసలోని ప్రగతిభవన్‌లో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వ హించారు. పార్టీ నాయ కులు, కార్యకర్తలు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు. జాతీయ జెండాను సీదిరి అప్పలరాజు ఎగురవేశారు. అలాగే పలాస పలాస జూని యర్ సివిల్ జడ్జి కోర్టు ఆవ రణలో జూని యర్ సివిల్ జడ్జి పరేష్ కుమార్ జెండా ఎగుర వేశారు. అలాగే



## పాతపట్నం క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

**పాతపట్నం, ఆగస్టు 15 (వార్త):** పౌరులందరూ దేశభక్తి, జాతీయ



భావంతో మెలిగి భారతదేశ సమగ్ర సౌభ్రాతృత్వాన్ని చాటాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. పాతపట్నం క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే విద్యార్థులకు బుక్స్‌తో పాటు పెన్నులు, పెన్సిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలమే ఈ స్వాతంత్ర్యమన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకోవడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అహింస మార్గంలో నడిచి గాంధీ మహాత్ముడు దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పైల బాబ్జితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## నారాయణలో స్వాతంత్ర్య వేడుకలు



**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 15 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని సూర్యమహాల్ వెనుక వైపు ఉన్న నారాయణ టెక్నో స్కూల్‌లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ బెహరా భాస్కర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు అకాడమిక్ డీన్ ఎంవీఆర్ మూర్తితో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.











## 3500 మీటర్లు ఎత్తులో.. జాతీయ జెండా

**టెక్కలి, ఆగస్టు 15 (వార్త):** టెక్కలి మండలం, కొండభీంపురం గ్రామానికి చెందిన సారా చిరం జీవి వినూత్నంగా జెండా వంద నం చేశారు. మదన్ గోపాల్ సాగర్ ఎదుట లచ్చన్నపేట గ్రామంలో పెద్ద కొండపై సుమారు 3500 మీటర్లు ఎక్కి, మువ్వన్నెల జెండాను ఎగుర వేశాడు. చిరంజీవి ఇంటర్నే షనల్ మౌంటైనర్, అథ్లెట్ ప్లేయర్, నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ కూడా. ఆంధ్రప్రదేశ్ నుంచి మౌంటెన్ కిలిమంజారో అలాగే ఎవ్రెస్ట్‌కి అర్హత సాధించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 16 ఆగస్టు 2024


## అవార్డు అందుకున్న ఆర్టీసీ టెక్కలి డిపో మేనేజర్



టెక్కలి, ఆగస్టు 15 (వార్త ): స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని టెక్కలి డిపో మేనేజర్ యన్ శ్రీనివాస రావుకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఈ వేడుకల సందర్భంగా శ్రీకాకుళంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఆయనకు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సేవా పురస్కారంతో తనపై మరింత భారం పెరిగిందన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తానన్నారు. ఆయనకు అసిస్టెంట్ మేనేజర్, అసోసియేషన్ ప్రతి నిధులు అభినందనలు తెలిపారు.

# నరసింహమూర్తి ఆదర్శనీయుడు



సంతబొమ్మాళి, ఆగస్టు 15(వార్త): ఉపాధ్యాయ వృత్తికే దివంగత మణి పాత్రుని నరసింహమూర్తి ఆదర్శమని బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల హెచ్ఎం రామకృష్ణ అన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో పాఠ శాల వ్యవస్థాపకులు, మాజీ ప్రధానోపా ధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దివంగత మణిపాత్రుని నరసింహామూర్తి విగ్రహావిష్కరణ జరి గింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మారుమూల గ్రామమైన బోరుభద్ర లో 1975లోనే హైస్కూల్ తీసుకురావడం ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు. ఆయన చేసిన సేవ లకు గుర్తింపుగా 1988లో రాష్ట్ర ప్రభు త్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గౌర వం ఆయనకు దక్కిందన్నారు. కేవలం ఐదుగురు ఉపాధ్యాయులతో శతశాతం ఉత్తీర్ణత పదవ తరగతిలో సాధించి, జిల్లాలోనే ఉత్తమ పాఠశాలగా బోరు భద్రను తీర్చిదిద్దారన్నారు. సభలో మాట్లాడిన వక్తలు ఈ ప్రాంతంలో పలు అభివృద్ధి పనులు నరసింహమూర్తి మాస్టారు కృషితోనే జరిగాయని గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా తీర ప్రాంత గ్రామాలకు రహదారులు, గరేబల్లి గెడ్డ వంతెన, బీసీ హాస్టల్ ఆయన కృషితోనే మంజూరయ్యాయన్నారు. ఆయన గుర్తింపుగా ప్రతి ఏడాది 10వ తరగతి లో క్లాస్ ఫస్ట్ వచ్చిన విద్యార్థికి రూ.5000, ద్వితీయ స్థానం పొందిన వారికి రూ.3000, తృతీయ స్థానం పొందిన వారికి రూ.2000 ప్రతి ఏటా ఇవ్వనునట్లు ఆయన మనవడు, జాతీ య బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజేష్ ప్రకటించారు. కార్యక్ర మంలో సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం, ఎంపీటీసీ సభ్యురాలు చింతాడ జయ, గ్రామ పెద్దలు చింతాడ దిలీప్ కుమార్, వజ్జ ప్రభాకర్, అప్పిని వెంకటేష్, ముద్దపు రమణమూర్తి, వల్లభ వసంత రావు, ఆరంగి రామారావు, కుటుంబ సభ్యులు, పూర్వ విద్యార్థులు గ్రామ స్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిభావంతులకు బహుమతులు



ఆమదాలవలస, ఆగస్టు 15(వార్త): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కుని పదో తరగతిలో అత్యధిక మార్కు లు సాధించిన విద్యార్థులకు ప్రతీ ఏటా సైకిల్‌ను తన తండ్రి స్వర్గీయ వండాన తవిటినాయుడు జ్ఞాపకార్థం బహూకరి స్తానని మాజీ వైస్ ఎంపీపీ వండాన ఉదయ్‌కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఏడాది నిమ్మతొర్లువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి న మట్ట శైలజకు గురువారం సైకిల్ ను బహూకరించారు. ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు తెలుగు మాష్టారు పాండ్రంకి కృష్ణారావు వారి తల్లిదండ్రులు శ్రీరాములు నాయుడు, సావిత్రమ్మ జ్ఞాపకార్థం నగదు బహు మతిని అందించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు సైరిగాపు శ్రీనివాస రావు తెలుగులో తొంభై ఆరు మార్కులు పైబడిన తొమ్మిది మంది విద్యార్థినీ విద్యార్థులు ఒక్కొక్కరికీ వెయ్యి రూపా యలు బహూకరించారు. గణిత ఉపా ధ్యాయులు గణేష్ తొంభై ఎనిమిది మార్కులు దాటిన నలుగురు విద్యార్థు లకు వెయ్యి చొప్పున బహూకరించారు. ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ పేదల జీవితాన్ని మార్చగలగే ఏకైక సాధనం చదువొక్కటేనని, విద్యార్థులను ప్రోత్స హించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తులసీబాయి, సర్పంచ్ ప్రతినిధి సోమరాజు తేజేశ్వర రావు, విద్యా కమిటీ చైర్మన్ పనస సీతమ్మ, టీడీపీ నాయకులు ముద్దాడ కృష్ణారావు, సిర్రా వెంకట్రావు, యర్లంకి గోవిందరావు, గుంటుపల్లి నారాయణ రావు, గులివిందల మహేష్, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవ మనుగడ



మందస, ఆగస్టు 15(వార్త): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మొక్కలు పర్యావరణానికి ఎంతో మేలుచేస్తామని సోషల్ వర్కర్, రౌతుపోలమ్మ సేవా సమితి అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఔగాన ఈశ్వరరావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా మందస మండలంలోని సొండిపూడిలో పాఠశాల ఆవరణలోమొక్కలు నాటారు. అనంతరం వక్తలు మాట్లా డుతూ గ్లోబల్ వార్మింగ్ చోటు చేసు కోవడంతో భూతాపం పెరుగుతోంద న్నారు. ఇప్పటికైనా మానవులు కళ్లు తెరచి, పచ్చదనాన్ని పెంచాలన్నారు. నాటకుంటే ప్రకృతి విపత్తులతో మానవ జాతికే వినాశనం కలుగుతుందన్న శాస్త్రవేత్తల మాటలు నిజమవుతాయ న్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయు రాలు సుజాత, సీహెచ్ లక్ష్మీనారాయణ, సర్పంచ్ చిచ్చుల నళిని, ఎ.నారాయణ రావు, కిరణ్, సూర్యనారాయణ, కె.రా మారావు, ఎం.సత్యం, ఎం.సురేష్, వై.వాసు, కె.రాజు, భాస్కరరావు, ఎల్.చంద్రరావు, శరత్ పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిగ్రస్తునికి ఆర్థిక సాయం



ఇచ్ఛాపురం, ఆగస్టు 15 (వార్త) : తులసిగాం గ్రామానికి చెందిన బోనెల కలియా కొంతకాలంగా నోటి క్యాన్సర్‌తో బాధపడు తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తులసి గాం యువసేన ఫౌండేషన్ గ్రామ యువత కలిసి ఆయన వైద్యానికి రూ.36,500 ఆర్థిక సాయాన్ని ఆ కుటుంబానికి అందించారు.

## కంప్యూటర్ ఆపరేటర్‌కు అవార్డు



ఇచ్ఛాపురం, ఆగస్టు 15 ( వార్త) : ఇచ్ఛాపురం తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ గిన్ని కోదండరావురెడ్డికి అవార్డు లభించింది. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో విశిష్ట సేవలు అందించినందుకు గాను గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి అచ్చె న్నాయుడు నుంచి ఆయన అవార్డు అందుకున్నారు. ఆయనకు తహసీల్దార్ యన్. వెంకటరావు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## విజ్ఞానదుర్గ హైస్కూల్‌లో.. ఆకట్టుకున్న వేషధారణలు



జలుమూరు, ఆగస్టు 15 ( వార్త) : చల్లవానిపేట గ్రామంలో విజ్ఞానదుర్గ హైస్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రామ సచివాలయం ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్వాతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన దుర్గ హైస్కూల్ లో పలువురు విద్యార్థినీ, విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణతో అందరినీ ఆకట్టుకున్నారు. జాతీయ పతాకాన్ని స్థానిక సర్పంచ్ పంచరెడ్డి రామచంద్రరావు ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు పి.పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా జెండా పండుగ

సారవకోట, ఆగస్టు 15 (వార్త) : సారవకోట మండలంలో జెండా వాడవాడలా రెపరెపలాడింది. గురువారం పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. బుడితి సామాజిక ఆసుపత్రి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మెడికల్ ఆఫీసర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా డా.చైతన్య మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి భారతదేశానికి స్వాతంత్ర్య తెచ్చేందుకు కృషి చేసిన మహనీయులను ఎన్నడు మరిచిపోరాదన్నారు. పలు వురు విద్యార్థులకు పెన్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు, వైద్యులు డా.యుగంధర్, వినోద్‌కుమార్, భార్గవి, వసుధ, సాయికుమార్, హెడ్ నర్స్ చిన్నమ్మి, జూనియర్ అసిస్టెంట్ శివప్రసాద్, చిన్నంనాయుడు, ల్యాబ్ టెక్నీషియన్ మురళి, జోగారావు, రామచంద్రరావు, విస్సు, రాజేశ్వరి, దయని, జయ, శానిటేషన్ సిబ్బంది, సెక్యూ రిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఎస్పీ కార్యాలయంలో..

**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 15 (వార్త):** ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఉత్తమ పోలీసులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.





## అంబరాన స్వాతంత్ర్య వేడుకలు

**హిరమండలం, ఆగస్టు 15 (వార్త):** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హిరమండలంలో ఘనంగా నిర్వహించారు.గురువారం మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలు ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ తూలుగు మేనక,తహశిల్దార్ కార్యాలయం ఎదుట తహశిల్దార్ బి.వెంకటరమణ, మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట మండల ప్రత్యేక ఆహ్వానితుడు,విద్యావేత్త తూలుగు తిరుపతిరావు మాస్టారు,పంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ దేవుదల సుందరమ్మ,స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు టి.కేశవరావు,( పభుత్వ ఆసుపత్రి ఎదుట వైద్యాధికారి సిహెచ్.సాయిగీత, పెద్దకోరాడ భరత్‌నగర్ ప్రేమసాయి వృద్ధాశ్రమంలో అధ్యక్షుడు,గౌరవ అధ్యక్షుడు అంధవరపు అబ్బాయి, అంధవరపు వెంకట సురేష్‌లు, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్.ఐ జి.నారాయణస్వామి,బిజేపి మండల అధ్యక్షుడు బోయన ధర్మారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.అలాగే పలు ప్రభుత్వ పాఠశాలలో సంబంధిత ఎస్ఎంసీ అధ్యక్షులు ఎగురవేశారు. మండలంలో పలు సేవలు అందజేసిన పంచాయతీ కార్యదర్శి,విఆర్ఓకు ఎంపీపీ సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బందితో పాటు వృద్ధాశ్రమ నిర్వాహకులు బెహరా సురేష్ (చంటి మాస్టారు), తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## సంతోష్ కుమార్‌కు అవార్డు



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంచి సేవలు అందజేసిన ఈసి (ఇంజనీరింగ్ సహాయకులు) ఎం.సంతోష్ కుమార్‌కు బెస్ట్ అవార్డు పొందారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని హిరమండలం క్లస్టర్ పరిధిలో పాతపట్నం, హిరమండలం, కొత్తూరు, ఎల్ఎన్‌పేట, సరుబుజ్జిలి, బూర్జ మండలాల పరిధిలో హిరమండలం మండలంలో మంచి సేవలు అందజేస్తుండటం పట్ల జిల్ల కేంద్రంలో డ్వామా పీడి చిట్టిరాజు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందజేసారు.ఈ మేరకు ఈసి సంతోష్‌కు అవార్డు అందుకోవటం పట్ల మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, నాయకులు, స్నేహితులు అభినందనలు తెలిపారు

## విద్యార్థులకు ప్రోత్సాహకాలు



విద్యలో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యుడు మామిడి గోవిందరావు ఆకాంక్షించారు.గురువారం పాతపట్నం ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు గొల్లంగి ఉదయ్‌కిరణ్ (584), బి.మణి(583), బి.జోయ్ ప్రియ(570), బి.చరిష్మా (562) లకు నగదు బహుమతి అందజేసారు. అలాగే మంచి ఫలితాలు అందజేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.కేశవరావును అభినందించారు.

## రెండు బైక్ లు ఢీ.. ముగ్గురికి తీవ్రగాయాలు



**టెక్కలి, ఆగస్టు 15(వార్త):** టెక్కలి-నౌపాడ రోడ్డులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సంతబొమ్మాళి మండలం కస్పా నౌపాడకు చెందిన వాకాడ జగన్ తన ద్విచక్ర వాహనంపై టెక్కలి వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీ కొట్టాడు. దీంతో టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయ ఉద్యోగి చంద్రమౌళి, ఆయన కుమార్తె లిఖితకు గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన జగన్‌ను శ్రీకాకుళం తరలించారు.

# మేజర్ రామ్ గోపాల్ నాయుడుకి కీర్తి చక్ర

*** స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల తర్వాత ఆంధ్రుడికి వచ్చిన గౌరవం * ఆనందంలో కుటుంబ సభ్యులు**
*** అభినందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి అచ్చెన్న**




**సంతబొమ్మాళి, ఆగస్టు 15 (వార్త):** మండలంలో నగిరిపెంట గ్రామానికి చెందిన మేజర్ మళ్ల రామ్ గోపాల్ నాయుడుకి అరుదైన గౌరవం దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కీర్తి చక్ర పురస్కారం అందుకోనున్న నలుగురిలో రామ్ గోపాల్ నాయుడు ఒకరు. 2012 లో భారత ఆర్మీలో చేరిన రామ్ గోపాల్ నాయుడు, 2023 అక్టోబర్ లో కుప్వారా నియంత్ర రేఖ వద్ద మోహరించిన ఆకస్మిక సైనిక బృందానికి రాంగోపాల్ నాయుడు లీడర్ గా ఉన్నారు. అక్టోబర్ 26న ఉదయం ఐదుగురు ఉగ్రవాదులు భారత భూభాగంలోకి చొరపడ్డారని రామ్ గోపాల్ కు సమాచారం అందింది. దీంతో వెంటనే రంగంలోకి దిగిన రామ్ గోపాల్ తోటి జవానులకు దిశానిర్దేశం చేస్తూ ఉగ్రవాదులపై విరుచుకుపడ్డారు. ఓ ఉగ్రవాది రాంగోపాల్ నేతృత్వంలో ఆర్మీ బృందంపై గ్రెనేడు విసిరాడు, అయినా భయపడకుండా ఉగ్రవాదులు పట్టుకొని హతమార్చాడు. రామ్ గోపాల్ నాయుడు కనబరిచిన సాహసానికి , బీకర పోరాటానికి ఈ అవార్డు ఎంపిక చేశారు. అయితే ప్రస్తుతానికి రాంగోపాల్ నాయుడు కాశ్మీర్ లో ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలో ఈ కీర్తి చక్ర అవార్డుని అందుకోనున్నారు. రాంగోపాల్ నాయుడు కీర్తి చక్ర అవార్డు ఎంపిక పట్ల జిల్లా వాసులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందనలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

### సాధారణ రైతు కుటుంబం నుండి కీర్తి చక్ర అవార్డుకు..

కీర్తి చక్ర అవార్డుకు ఎంపికైన మళ్ళ రామ్ గోపాల్ నాయుడుది సాధారణ రైతు కుటుంబం. తండ్రి అప్పలనాయుడు రైతు. తల్లి హేమమాలిని గృహిణి. రామ్ గోపాల్ 1995 జూన్ 16న జన్మించారు. కోరుకొండ సైనిక్ స్కూల్లో విద్యను అభ్యసించారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీలో 2012లో ఉద్యోగం సాధించారు. ఇండియన్ మిలటరీ అకాడమీ లో 2017 నుండి 2016 వరకు ఉద్యోగం నిర్వహించారు. ఆర్మీ లెఫ్టినెంట్‌గా 2016 నుంచి 2018 వరకు పనిచేశారు. కెప్టెన్‌గా 2018 నుండి 2022 వరకు చేశారు. 2022లో కాశ్మీర్ లో మేజర్ గా బాధ్యతలు చేపట్టి ప్రస్తుతం అక్కడే ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇతనికి భార్య ఐశ్వర్య, కూతురు హైరా ఉన్నారు. 2015లో ప్రెసిడెంట్ గోల్డ్ మెడల్ కూడా వచ్చింది.

### అవార్డుతో ఆనందం..

నగిరి పెంట గ్రామానికి చెందిన రామ్ గోపాల్ నాయుడుకు కీర్తి చక్ర అవార్డు రావడం పట్ల గ్రామస్తులు కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవార్డు తమ గ్రామానికి గర్వకారణంగా ఉందని తెలిపారు.

### రామ్ గోపాల్ నాయుడుకి అభినందనలు :

జమ్ము కాశ్మీర్లో కుప్వారా జిల్లాలో నియంత్రణ రేఖ వద్ద ఉగ్రమూకలతో పోరాడి వారిని తుదముట్టించడమే గాకుండా తోటి సైనికులను రక్షించిన సాహసి మళ్ల రామ్ గోపాల్ నాయుడుకి కీర్తి చక్ర పురస్కారానికి ఎంపిక కావడం మన ఆంధ్ర రాష్ట్రానికి గర్వకారణమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులు అన్నారు. ఆయనకు అభినందనలు తెలిపారు.

## అన్న క్యాంటీన్ పనుల పరిశీలన

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 15 (వార్త):** శ్రీకాకుళం నగరంలో నిర్మాణంలో ఉన్న అన్నక్యాంటీన్ నిర్మాణ పనులను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్‌తో కలసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర పరిధిలో ఏడురోడ్ల జంక్షన్ వద్ద ఒకటి, పాతబస్టాండ్ జంక్షన్‌లో ఒకటి రెండు అన్నాక్యాంటీన్లను శుక్రవారం ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఉదయం 11 గంటలకు అన్నక్యాంటీన్లను వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని పేదోడికి పట్టెడన్నం పెట్టే అన్నక్యాంటీన్లను ప్రారంభిస్తుండడం శుభపరిణామని చెప్పారు. గతంలో తెలుగుదేశం హయాంలో అన్నక్యాంటీన్ల ద్వారా నిత్యం నగర పరిధిలో వేలాది మంది తమ కడుపు నింపుకునే వారని అన్నారు. కేవలం రూ.5కే ఆహారాన్ని పెట్టేవారని తెలిపారు. జగన్ ప్రభుత్వం వీటిని పక్కన పెట్టడంతో శిథిలావస్థకు చేరుకున్నాయని చెప్పారు. అన్న క్యాంటిన్లు రద్దు చేసినా తన ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా 584 రోజుల పాటు ఆహారం అందజేయడం జరిగిందన్నారు. వర్షం వచ్చినా, ఎండలు మండుతున్నా, పండుగలు వచ్చినా ఏనాడూ అన్న క్యాంటీన్‌ను ఆపకుండా ప్రతీరోజూ పేదవాడి ఆకలి తీర్చామని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్న క్యాంటీన్లకు పూర్వ వైభవం వచ్చిందని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు.

## ఉత్తమ ఉద్యోగిగా రవి కుమార్ సాహు

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు15 (వార్త):** సారవకోట మండలం, కుమ్మరి గుంట గ్రామ పంచాయతీ కార్యాలయం కి చెందిన పశు సంవర్ధక సహాయకుడు రవి కుమార్ సాహు ఉత్తమ ఉద్యోగి అవార్డును పశు సమర్ధక శాఖ జెడి డా. వి. జయరాజ్ చేతుల మీదుగా శ్రీకాకుళం పశు సమర్ధక శాఖ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా డా.వి.జైరాజ్ మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగిగా రవి కుమార్ సాహు నిలవటం హర్షణీయమని, బాధ్యతగల ఉద్యోగంలో ఉంటూ సేవలు అనివార్యమని, స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన రవి సాహు సేవలు కొనసాగిస్తూ ఉత్తమ ఉద్యోగిగా నిరంతరం నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఎందరో మహనీయుల..

# త్యాగ ఫలితమే.. ఈ స్వాతంత్ర్యం



**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 15 (వార్త):** అమరవీరుల త్యాగ ఫలితం వల్లనే బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం సాధించామని డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. గురువారం పెద్దపాడులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ప్రముఖ వైద్యులు, జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలు కోసం పదివేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, విద్యాకమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413